RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 38 పేజీలు: 04 బుధవారం 23 జూలై 2025



## రైతులను ఇబ్బంది పెడితే సహించం

మన సాక్షి గొంతుక డెస్క్ క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## ఆర్టీసీ 6700కోట్ల అరుదైన రికార్డు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ఆర్టీసీ.. మరో మైలురాయి దాటింది. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. దింతో మహిళలు ఉచిత ప్రయాణ విలువ రూ.6700 కోట్లుగా నమోదు అయినట్లు ఆర్టీసీ పేర్కొంది.ఉచిత బస్సు పథకం కోసం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి నిధులు విడుదల చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఈ తరుణంలోనే రేపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోల్లో 341 బస్ స్టేషన్ లలో సంబరాలు జరుపనున్నారు.



## ఆగస్టు 2న పీఎం కిసాన్ నిధులు జమ

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధానమంత్రి కిసాన్ యోజన నిధుల విడుదల తేదీ దాదాపు ఖరారైంది. దేశంలోని రైతులకు అందించే పీఎం కిసాన్ యోజన 20వ విడత సహాయ నిధులు ఆగస్టు 2న అన్నదాతల అకౌంట్లో జమ కానున్నాయి.

## ఆడబిడ్డ నిధి అమలుచేస్తాం



మన సాక్షి గొంతుక డెస్క్ ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తెలిపారు.

## కులగణన దేశానికే మార్గదర్శనం

### తెలంగాణ కులగణన చరిత్రాత్మకం



మన సాక్షి గొంతుక డెస్క్ కులగణనను క్యాబినెట్, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమెదించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన దేశంలోనే చరిత్రాత్మకంగా మారిందని ఫేర్కొన్నారు.ఇక్కడి ప్రభుత్వం కులగణన చేసి తర్వాత దేశవ్యాప్తంగా కులగణనపై చర్చ మొదలైందని తెలిపారు. కులగణన అవసరం లేదని కేంద్రంలోని బిజెపి మొదట మాట్లాడిందని.. తెలంగాణ సర్కారు, రాహుల్ గాంధీ ఒత్తిడితోనే జనగణనలో కులగణన చేస్తామని మోదీ ప్రకటించారని అన్నారు.

## బీసీల రిజర్వేషన్లపై కుట్ర

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ , బీజేపీ రెండు జాతీయ పార్టీలు బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.తెలంగాణలో బీజేపీకి ఓట్లు రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు.






## యూరియా కొరత లేదు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో యూరియా కొరత లేదు ఎవరైనా యూరియా కృత్రిమ కొరత సృష్టించి, రైతులను ప్రలోభాలకు గురిచేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శిక్షణ, గనుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు.

## మహాశక్తి పథకాన్ని బంగాళాఖాతంలో కలిపినట్లేన..

మన సాక్షి గొంతుక డెస్క్ మహాశక్తి పథకాన్ని పథకాన్ని బంగాళాఖాతంలో కలిపినట్లేనని చెప్పారు. సూపర్ సిక్స్‌లో ఒక సిక్స్‌కి పంగనామాలు పెట్టినట్లేనని ఎద్దేవా చేశారు. మంచి ప్రభుత్వం అని చెప్పుకొనే కూటమి ప్రభుత్వానికి ఇది నిజంగా సిగ్గుచేటని విమర్శించారు. మంచి ముసుగులో మహిళలను ముంచుతున్నారని, ఆ మధ్య సీఎం చంద్రబాబు గారేమో పథకాన్ని లో కలిపామని,అమలు చేసేశామని అబద్ధాలు చెప్తారని విమర్శించారు సూపర్ సిక్స్ ఎక్కడ అని అడిగే వాళ్ళ నాలుక మందం అంటారని, ఇవాళ చంద్రబాబు, మంత్రిగారేమో మహాశక్తి కోసం ఆంధ్రాను అమ్మాలని అంటారని, అంత డబ్బు ఎక్కడి నుంచి తేవాలో అర్థం కాద అంటారని వైఎస్ షర్మిల విమర్శించారు.




## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తాం..




మన సాక్షి గొంతుక డెస్క్ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా యాడ్ చేసేందుకు అవకాశం కల్పించామని చెప్పారు. హైదరాబాద్?లో 43 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇంకా లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్?లో ఉన్నాయన్నారు.



## నూతన సిసి రోడ్డును అనుమతులు లేకుండా తవ్వినందుకు రూ.20 వేల జరిమానా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 7వ వార్డు రామంతపూర్ లో కొత్తగా సిసి రోడ్డును వేశారు. రోడ్డును ఇంకా అధికారులు ప్రారంభించలేదు. మున్సిపల్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతి లేకుండా రోడ్ కటింగ్ చేసినందుకు గాను జానంపేట రాములుకి మంగళవారం మున్సిపల్ కమిషనర్ యోగేష్ సూచనలతో అధికారులు రూ. 20 వేలు జరిమానా విధించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది భరత్, మహేష్, శివ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## హత్యాయత్నం బాధాకరం

### రాజకీయాలను వ్యక్తిగతంగా చూడరాదు

### మాజీ జెడ్పిటిసి దంపతుల పరామర్శ

షాద్‌నగర్/ఫరూక్‌నగర్, జూలై 22 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డిపై ఇటీవల జరిగిన హత్యాయత్నం ఘటనపై రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు, జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, భర్త శ్రవణ్ రెడ్డితో కలిసి రవీందర్ రెడ్డిని ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన విశాల, "రాజకీయాలను మన వ్యక్తిగత విరోధాలుగా మార్చకూడదు. ఎన్నికల సమయంలో విభేదాలు సహజం. కానీ ఎన్నికల తర్వాత అందరం కలసి ప్రజల అభివృద్ధికి పనిచేయాల్సిన బాధ్యత ఉంది. రాజకీయంగా ఎదుర్కోలేక హత్యాయత్నాలకు పాల్పడటం అర్థరహితమైంది, అమానుషం," అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు సమాజాన్ని వెనక్కి తీయనున్నాయని పేర్కొన్నారు. ఈ దాడి వెనుక ఉన్న కుట్రదారుల్ని పోలీసులు త్వరగా గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరగాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రవీందర్ రెడ్డి పక్షాన ఉందని వెల్లడించారు.



## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కల్తీకల్లు నిషేధించాలి... ఆమ్ ఆద్మీ పార్టీ...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 22 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కల్తీకల్లు తాగి ఇటీవల చాలామంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణలో కల్తీ కల్లు ను నివారించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆమ్ ఆద్మీ పార్టీ వినతిపత్రం ఇచ్చింది. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న కల్లు కాంపౌండ్ లో కల్తీ కల్లు తాగి పదిమందికి పైగా మృతి చెంది చాలామంది అనారోగ్యానికి గురయ్యారని విషయం తెలుసుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మండిపడ్డారు మృతుల కుటుంబాలకు 20 లక్షల చొప్పున అనారోగ్యానికి గురైన వారికి ఐదు లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ కల్లు ను నిషేధించాలని వారు మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# గూడూరు గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ





ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం రేషన్ కార్డుబి10 సంవత్సరాల కల నెరవేర్చిన%శీ% రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించే బాధ్యత మీదే ముస్తాబాద్ మండలంలోని గూడూరు గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.బిఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గారు మాట్లాడుతూబిగత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ%ది అన్నారుబిరేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారుబిఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారుబిమహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారు అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు అన్నారుబికాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుంది అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారుబిఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు గూడూరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుబి

# ఘనంగా దాశరధి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలు..

### నివాళులర్పించిన బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 22 హైదరాబాద్ నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతుకను తన సాహిత్య%శీ% ద్వారా వినిపించిన మహాకవి దాశరధి కృష్ణమాచార్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువ నేత రాపోలు నవీన్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు మంగళవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కవి దాశరధి శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా మహబూబాబాద్ మండలంలోని గూడూరు గ్రామంలో జన్మించిన దాశరధి తెలంగాణ నిజాం నవాబు పట్ల చిన్న వయసు నుంచి తిరగబడే తత్వంతో తన కలంతో ప్రజలను జాగృతి పరచారని అన్యాయాలు, అక్రమాల మీద ఆయన కురిపించిన కవిత సౌరభాలు మహోన్నతమైన అవినీతిపై అక్షర శస్త్రాలను సంధించి నూతన సమాజాన్ని కాంక్షించిన ఉద్యమ ధీరుడు అని తెలంగాణను తట్టి లేపే విధంగా తన సాహిత్యాన్ని పరుగులు తీయించి ఏనాడు వెన్నుచూపని తన సాహసోపేతమైన ప్రయాణంలో అనేక అవమానాలు అనేక చిత్రహింసలు భరించి కలంతో సమాజాన్ని జాగృతంచేసిన ఉద్యమ నేత అని, ఆయన రాసిన ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడ బానల మెంతో అనే గేయం నేటికీ అనేక వేదికల మీద వినిపిస్తుందని మా నిజాము రాజు తెలంగాణకు పట్టిన బూజు అని నిర్భయంగా ప్రకటించిన విప్లవధార దాశరధి కృష్ణమాచారి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ వెంకటరమణ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎస్.కె ఇంతియాజ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమర్రాజు వెంకట్, తక్కెళ్ళ నాగార్జున పంగా నరసింహారావు అమరవరపు సాగర్ కనిక జాషువా సంస్కృతి నవ్య అనూష దీప స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ చెల్లె తమ్ముడు అన్న అయ్యా అంటూ వారి సమస్యను అడిగి తెలుసుకొని

## వెంటనే పరిష్కారం చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్



మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని// అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారమే రామగుండం నియోజవర్గంలో ప్రతి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాముురామగుండం 7వ డివిజన్ సమస్యలపై ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ వెంటనే స్పందనప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ కృషిరామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్ సమస్యలపై స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఎండి నజీమ్ ఇటీవల ఎమ్మెల్యే కలుసుకుని సమస్యలను వివరించారు. ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే స్వయంగా డివిజన్లో పర్యటించి సమస్యలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాసనసభ్యులు గౌరవ శ్రీ ఎంఎస్ రాజ్ ఠాగూర్ గారు మాట్లాడుతూ ఈరోజు డివిజన్ అధ్యక్షులు నజీమ్ అన్న మా డివిజన్లో ఒకసారి పర్యటించాలని కోరగా వెంటనే ఏడవ డివిజన్ ప్రజల కష్టసుఖాలు అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందామని ఏమైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కారం కృషి చేద్దామనేసి ఈరోజు స్వయంగా నేను రావడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోలైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంవత్సర నర కాలంలో అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చేస్తున్నాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేద కుటుంబాలకు బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది ప్రతి ఒక్కరు కూడా దయచేసి డివిజన్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు డివిజన్ లో అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ద్వారా మీకు వచ్చే సంక్షేమం పతకాల విషయంలో ఎక్కడ కూడా ఇబ్బంది జరిగితే మీ డివిజన్ అధ్యక్షుడు నజీమ్ మరియు మాజీ కార్పొరేటర్ వివిధ నాయకులు ఉన్నారో వారికి వారి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు ఈ సందర్భంగా నజీమ్ గారు మాట్లాడుతూ "ప్రజల సమస్యలను నా వ్యక్తిగత బాధలుగా భావిస్తున్నాను. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల లేని 100 మందికి పైగా కార్డులు నా స్వంత ఖర్చుతో పొందేలా చేశాను. ప్రస్తుతం డివిజన్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వంటి పనులు ఎమ్మెల్యే గారి సహకారంతో పూర్తిచేయడానికి కృషి చేస్తున్నాను," అని అన్నారు. ఇకపై కూడా ప్రజలు ఏ సమస్యను తన దృష్టికి తీసుకురాగలిగితే, వెంటనే ఎమ్మెల్యే గ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తానని నజీమ్ హామీ ఇచ్చారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 23 జూలై 2025

# తెలంగాణలో బొగ్గుగని కార్మికసంఘం ఇంచార్జి గా నియమితులైన కొప్పుల ఈశ్వర్

## ఘనస్వాగతం పలికిన టిబిజికేఎస్.శ్రేణులు



మన// సాక్షి//గొంతుక//గోదావరిఖని//భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఇటీవల జరిగిన సమావేశంలో తెలంగాణ బొగ్గగని కార్మికసంఘం బలోపేతం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో సింగరేణి కార్మికుల హక్కులు ,సంక్షేమ కార్యక్రమాలను పరిరక్షించేందుకు తెలంగాణ బొగ్గగని కార్మికసంఘాన్ని బలోపేతం చేయడానికి సింగరేణి సంస్థ పరిరక్షణకు సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనుభవం ఉన్న మాజీ మంత్రి వర్యులు సింగరేణి కార్మికుడు కార్మిక నాయకుడు కొప్పుల ఈశ్వర్ తెలంగాణ బొగ్గగని కార్మికసంఘం ఇంచార్జిగా నియమించడం జరిగింది ఈ సందర్భంగా వారు మొదటి సారిగా గోదావరిఖనికి వస్తున్న సందర్భంగా తెలంగాణ బొగ్గగని కార్మికసంఘం నాయకులు సింగరేణి ఉద్యోగులు శ్రేణులు వివిధ ప్రాంతాలనుండి వచ్చి స్థానిక గోదావరిఖని మునిసిపల్ ఆఫీస్ అంబేద్కర్ చౌరస్తా నుండి రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలకడం జరిగింది..

ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ బొగ్గగని కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ .టిబిజికె.ఎస్. శ్రేణులను మరియు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ బొగ్గగని కార్మికసంఘం అధికార సంఘంగా ఉన్న 10 సంవత్సరాల కాలంలో గౌరవ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సహకారంతో సింగరేణి ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగినది కారుణ్య నియామకాల పేరిట సుమారుగా 20 వేల మంది డిపెండెంట్ లకు సింగరేణి ఉద్యోగాన్ని కల్పించడం జరిగింది..అంతేకాకుండా కార్మికులకు కార్మిక కుటుంబసభ్యులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం, కార్మికుడు సొంత ఇంటికి గాను పది లక్షల వడ్డీలేని రుణం, మహిళలకు సింగరేణి సంస్థలోఉద్యోగావకాశాలు కల్పించడం, కార్మికుడు ఉంటున్నటువంటి క్వార్టర్లలో . ఏసి. సదుపాయం, ఇలా అనేక సంక్షేమ పథకాలను సౌకర్యాలను కార్మికులకు అందించడం జరిగింది ప్రస్తుత పరిస్థితులలో సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం అధికమైందని దానివల్ల సంస్థ మనుగడకే ముప్పువాటిల్లే పరిస్థితులు ఉన్నాయని సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల పక్షాన పోరాడాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఆదేశాల మేరకు తెలంగాణ బొగ్గగని కార్మికసంఘం ఇంచార్జిగా తెలంగాణ బొగ్గగని కార్మికసంఘాన్ని బలోపేతం చేసే దిశగా రానున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గగని కార్మికసంఘాన్ని గుర్తింపుసంఘంగా నిలపెట్టడానికి కార్మిక హక్కులను కార్మిక సంక్షేమాలను కాపాడటానికి ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరుతున్నాను..టిబిజికె.ఎస్.అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్ పెద్దపల్లి అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే లు పుట్ట మదుకర్, నడిపెల్లి దివాకర్, కౌశిక్ హరి, ఓరుగంటి రమణారావు, పిటి స్వామి, సురేందర్ రెడ్డి, మాదాసి రామ్మూర్తి, నూనెకొమురయ్య, పర్లపల్లి రవి, జావిద్ పాషా, సంపత్ రెడ్డి, ప్రబాకర్ రెడ్డి, వడ్డెపల్లి శంకర్, ఐలి శ్రీ నివాస్, నాగెల్లి సాంబయ్య, బండి రమేష్, మెడిపల్లి సంపత్, మల్రాజ్ శ్రీ నివాసరావు, అధిక సంఖ్యలో టిబిజికెస్ శ్రేణులు బి.ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డులను మండల కేంద్రంలో పంపిణీ చేయనున్నారని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ యోగేష్, డిప్యూటీ తహసిల్దార్, ఎంపీఓ నాగభూషణంలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వనమహోత్సవం విజయవంతం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప పరిపాలన మార్గదర్శకుడు వివిఎస్ అచ్చితానందన్. సీపీఎం



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 22 విజయభాస్కర్పరిపాలన విధానాలలో ప్రభుత్వాలకు, ప్రజాప్రతినిధులందరికీ మార్గదర్శకంగా నిలిచిన గొప్ప పాలన మార్గదర్శకుడు వీఎస్ అచ్చితానందన్ అని, అతను అందించిన సేవలను దేశం మరిచిపోదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ లో అనారోగ్యంతో మరణించిన కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో భూ సంస్కరణలు పకడ్బందీగా అమలుచేసి,భూమిలేని పేదలందరికీ భూమిని పంచిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ వివిఎస్ అచ్యుతానందన్ అని కొనియాడారు. పాలన ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులను భర్తీ చేసి, ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేలా పరిపాలన విధానాలను రూపొందించిన పాలన మార్గదర్శకుడు వి.ఎస్ అచ్యుతానందన్ అని కొనియాడారు.నాటి కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణ చేస్తుంటే, కేరళ రాష్ట్రంలో మాత్రం ప్రభుత్వ ఆధ్వర్యంలో నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం అచ్యుతానందన్ ప్రయత్నం చేశారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనాన్ని చట్టబద్ధం చేసి,అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం ప్రయత్నించారని అన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు స్థానిక స్వపరిపాలన విధానాలను సమర్ధవంతంగా అమలు చేసి, స్థానిక సంస్థలను బలోపేతం చేశారని అన్నారు. భూస్వాముల దోపిడికి గురవుతున్న వ్యవసాయ కార్మికులను ఐక్యం చేసి సంఘాలను ఏర్పాటు చేసి వారిని సంఘటితంగా చేశారని అన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రజా పోరాటాలలోకి వచ్చి జైలు జీవితం అనుభవించారని అన్నారు. సమాజంలో దోపిడీ, అసమానతలకు గల కారణాలను శాస్త్రీయబద్ధంగా అధ్యయనం చేసారని,సంపద వికేంద్రీకరణ ద్వారానే సకల సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి, ఆ దిశగా కార్మిక ప్రజా పోరాటాలను నడిపారని అన్నారు.అసమానతల నిర్మూలనకు సామాజిక న్యాయ పరిరక్షణకు కట్టుబడి ఉండి, మతోన్మాదనికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను, ప్రగతిశీల అభ్యుదయ శక్తులను ఏకం చేసారని అన్నారు. ముఖ్యమంత్రి హోదా లో ఉన్న పార్టీ కార్యకర్తలకు నిరంతర అందుబాటులో ఉంటూ, కార్యకర్తల అండగా ఉండేవారని అన్నారు.నిరాడంబరత,నిబద్ధత, నిజాయితీలతో జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి,పార్టీ సిద్ధాంతాల కోసం నిరంతరం పనిచేసినటువంటి మహోన్నత వ్యక్తి వీయస్ అచ్చితానందన్ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.అచ్యుతానందన్ స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు కార్మిక వర్గ ఐక్యతకు,మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాల ద్వారా ప్రజలను, కార్మికులను సంఘటితం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రంగన్న, బాలకృష్ణ, విష్ణ, రామాంజనేయులు, నరసింహ, ఎల్లప్ప, లక్ష్మన్న,కృష్ణ, వీరేష్, బాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కార్డు పునరుద్ధరణకు అవకాశం



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి జులై 22.సింగరేణి విశ్రాంత కార్మికులు, వారి భార్యలు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకొనేందుకు అవకాశం కల్పి స్తున్నట్లు పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది నవంబరులో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఏరియాలోని 725 మంది అందజేయలేదన్నారు. కార్డు రెన్యువల్ చేయించుకోకపోతే వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. సంబంధిత ధ్రువపత్రాలను ఆన్ లైన్లో సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకో వాలని సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 22, (మన సాక్షి గొంతుక) : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ ఘన్‌పూర్ మాజీ వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తాటికొండ గ్రామంలో హైదరాబాద్ కు చెందిన మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. సుమారు రెండు వందల మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటుగా మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీటిని నిలువ లేకుండా చేసుకొని బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించిన ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, మార్క శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సిగిరెట్ ప్యాకింగ్ కాటన్స్ ను దొంగతనం

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 22 విజయభాస్కర్గద్వాల పట్టణ కేంద్రం సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పూర్తి వివరాలలోకి పోతే అయిజ మండల కేంద్రం లో జయలక్ష్మి ఏజెన్సీ సిగిరెట్ షాప్ లో ఈ నెల 11-07-2025 రోజున దాదాపు 18 లక్షల రూపాయలు ఖరీదు చేసే సిగిరెట్ ప్యాకింగ్ కాటన్స్ ను దొంగతనం చేయడం జరిగింది ఇదో వింత రకమైన దొంగతనం అందరు దొంగలు ఎక్కువ శాతం బంగారు అభరణాలు. డబ్బులు. ఇలా పలు రకాలుగా ఉన్న దొంగతనాలు చేయడం చూసాము కాని ఈ రాజస్థాన్ కు సంబందించిన దొంగలు మాత్రం చరిత్ర చెప్పుకునే విదంగా తమదైనా శైలిలో ఒక వింత విధానం లో త్రాగి పడేసే సిగిరెట్స్ దొంగతనం చేయడం ఆశ్చర్యం కలిగించిది సిగిరెట్స్ ప్యాక్ కాటన్స్ ను దొంగతనం చేసిన వ్యక్తులను మీడియా ముందు ప్రవేశపెట్టడం జరిగింది తదుపరి అ వ్యక్తులను రిమాండ్ కు పంపడం జరిగింది

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ముందు చూపు తో వ్యవహరిస్తున్న రామగుండం రాజు



మన//సాక్షి//గొంతుక//గోదావరిఖని//రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాల్లో రామగుండానికి ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంటుంది పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన ప్రాంతీయ గా పలు రకాల సమస్యలు కలిగి ఉంటాయి రామగుం గం అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు మొదటి నుండి రామగుండం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు రోడ్డు వెడల్పు పర్యావరణ కాలుష్యము ములుగు నీరు సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తూ ఉన్నతాధికారులకు నివేదికలు తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు మరోవైపు ముఖ్యమంత్రి మంత్రుల తో భేటీ అవుతూ రామగుండానికి నిధులు కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు రామగుండానికి ముందుచూపుగా భవిష్యత్తు అవసరాల కోసం రాజు దురదృష్టం న్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఒకవైపు పట్టణ ప్రాంతాన్ని అభివృద్ధి కోసం కృషి చేస్తూనే మరోవైపు గ్రామీణ ప్రాంతాల వైపు దృష్టి సారిస్తూ ఉన్నారు పాలకుర్తి మండలానికి 3కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి మండల గ్రామాల పై తన ప్రేమను చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు మరోవైపు విద్యార్థులకు యువకులకు మహిళలకు ఉపాధి అవకాశాలకు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు రామగుండంపై రాజు ప్రేమ మమకారాన్ని నిలబెట్టుకుంటున్నాడని ప్రజలు కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నారు



## స్థానిక సంస్థ ల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి...

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 22(మన సాక్షి గొంతు క ):స్థానిక సంస్థ ల్లో వికలాంగులకు ప్రతి నిద్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక %చీూ=ఱ ×చీఱ×ూ% మెదక్ జిల్లా అధ్యక్షులు దేవయ్య గారు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చారు.వినతి పత్రం లో గ్రామ పంచాయతీ మండల్పరిషత్ జిల్లా పరిషత్ లలో వికలాంగులను నామినేటెడ్ సభ్యులు గా నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలన వ్యవస్థ లో వికలాంగులకు ప్రతి నిద్యం కల్పించడం ద్వారా వికలాంగులఅభివృద్ధి కి అవసరం ఐనా సంక్షేమ కార్యక్రమాలు సమర్ధ వంతంగా అమలు ఔతాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రతి నిద్యం పొందితే రాజీవ్ యువ వికాసం ఇందిర మ్మ ఇండ్లు వికలాంగులకు పూర్తి స్థాయి లో అందుతాయని వికలాంగులు ప్రత్యేక్షంగా పాలన వ్యవస్థ లో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్య లు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ ల నిర్వహణ కు సన్నద్ధం అవుతునందున తక్షణమే నిర్ణయం తీసుకోని స్థానిక సంస్థ ల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విదంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్స్ చెయ్యాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఎన్ పి ఆర్డి ఇండియా మెదక్ జిల్లా కలెక్టర్ ను కోరా రు.

కార్యక్రమం లో అధ్యక్షులు దేవయ్య గారు ప్రధాన కార్యదర్శి నాసిర్ గారు ఖాజా గారు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రతినిధ్యం కల్పించాలి...



వికలాంగులకు రాబోయే స్థానిక సంస్థల్లో చత్తీస్‌ఘడ్, రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రల్లో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించెవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిపార్స్ చేయాలని %ఱూా% ను ఈరోజు స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ నాగర్ కర్నూల్ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని అందజేసింది.వినతిపత్రంలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు మరియు జిల్లా పరిషత్‌లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని %ఱూా% దృష్టికి తీసుకెళ్ళారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు తదితర పథకాలు కోట ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని, వికలాంగులు ప్రత్యక్షంగా పాలనా వ్యవస్థలో భాగస్వాములుకావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాదం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకుని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ జిల్లా %ఱూా% ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాజశేఖర్ . నాగర్ కర్నూల్ నియోజకవర్గం కన్వీనర్ బిమ్ సాగర్. కొల్లాపూర్ నియోజకవర్గం కన్వీనర్ బాలపిర్ బలమూరు మండలం కన్వీనర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ మాజీ ఎం.పి బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండల బీ.ఆర్.ఎస్.పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ మాజీ ఎం.పి, మాజీ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు రోజు సందర్బంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూదనారావు, మాజీ మండల కో అప్షన్ సభ్యులు అజారుద్దీన్,మాజీ సర్పంచ్ లు అశోక్, గడ్డం మల్లారెడ్డి, లచ్చయ్య, మనాల బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ సామల దేవరాజం, మాజీ ఎంపీపీ శ్రీలత, బుజ్జయ్య, స్వామి గౌడ్,కొంక నర్సయ్య, బాలే సంజీవ్, దశరథం, కోరుట్ల రవీందర్, రియాజ్, అనిల్ రెడ్డి, అమీర్ సబ్, మిల్కురి మల్లారెడ్డి, గుర్రం మల్లేశం, సురేష్, జేఎస్ గౌడ్, నగేష్, తిరుపతి గౌడ్, రమేష్, పోచంపెల్లి రాజమల్లు,కాంతయ్య అన్నపు తిరుపతి,కొండబత్తిని త్రినాథ్, చందు, అరుణ్, మండల తాజా మాజీ ప్రతినిధులు గ్రామశాఖ అధ్యక్షుడు లు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 22, (మనసాక్షి గొంతుక): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకొని బిల్లులు పొందాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని తానేదార్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్మాణం జరుగుతున్న ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. కొంత మంది బిల్లులు రావడం లేదని తెలపగా వెంటనే అధికారులను వివరణ అడిగారు. అధికారులు బ్యాంక్ సమస్య వల్ల ఆలస్యం అవుతుందని, రెండు రోజుల్లో జమ అవుతాయాని తెలిపారు. మరికొందరికి సాంకేతిక సమస్యల వల్ల ఇబ్బంది ఏర్పడుతుందని అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ఎలాంటి జాప్యం లేకుండా వెంట వెంటనే బిల్లులు వచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు చూడాలని అధికారులకు సూచించారు. మూడు రోజుల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్లపై ఈ సమీక్షా సమావేశానికి పూర్తి స్థాయి సమాచారంతో రావాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు లబ్ధిదారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షుడు బెలిదె వెంకన్న, కాంగ్రెస్ నేతలు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, భూర్ల శంకర్, హౌసింగ్ డిఈ చంద్రశేఖర్, ఏఈ అఖిల, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాలపై జిల్లా టాస్కోర్స్, ముస్తాబద్ పోలీసులు ఆకస్మిక దాడులు.




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు

ముగ్గురుపై కేసు నమోదు,నిబంధనలకు విరుద్ధంగా లైసెన్స్ లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు.వివరాలు వెల్లడించిన ముస్తాబద్ ఎస్.ఐ గణేష్.నిందుతుని వివరములు:.గడిపర్తి శ్రీనివాసరావు తండ్రి.వెంకటయ్య వయస్సు. 56 సం. లు ,నిజామాబాద్.లిఓర్సు సాయి మల్లు,తండ్రి క్రీష్టయ్య,%ఘస్త్రవ%.నందిపేట గ్రామం, నిజామాబాద్.శివరాత్రి రాజు తండ్రి.వెంకటయ్య,నామపూర్, ముస్తాబద్ మండలం.ఈసందర్భంగా ఎస్.ఐ గణేష్ మాట్లాడుతూ...నిజామాబాద్ జిల్లా నందిపేట గ్రామానికి చెందిన గడిపర్తి శ్రీనివాసరావు తండ్రి.వెంకటయ్య వయస్సు. 56 సం. లు అనే వ్యక్తి తన యజమాని ఓర్సు సాయి మల్లు ఆదేశాల మేరకు తేదీ 21/07/2025 రోజున రాత్రి తన టాటా వాహనంలో ఎలాంటి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను తీసుకవచ్చి నామపూర్ గ్రామంలోని శివరాత్రి రాజు తండ్రి.వెంకటయ్య అనే వ్యక్తికి బండ పనుల నిమిత్తం అమ్ముతుండగా నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ సి.ఐ నటేష్,ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో దాడులు చేసి వారి వద్దనుండి పేలుడు పదార్థాలు 1. %×సముశ్రీ్రాశీషవతీ స్త్రవశ్రీఫ్ఱఅ ర్ఱఎెం 2600 ,×సముశ్రీ ఎశీశీర్‌వతీ స్త్రవశ్రీఫ్ఱఅ ర్ఱఎెం% 405,6000 మీటర్ల %×సముశ్రీ ఎశీతీసవఇ% వైర్ , %ఐవశీఅఫ్శీతీం%175 మరియు టాటా యోధా వాహనం నెం. %ఖూ-16-ఖజ%-2772 స్వాధీనం చేసుకొని1. శ్రీనివాసరావు 2. శివరాత్రి రాజు మరియు 3.ఓర్సు సాయి మల్లు అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది ఎస్.ఐ గణేష్ తెలిపారు.ఎవరు కూడా ప్రజా నివాస ప్రాంతాల్లో ఎలాంటి లైసెన్స్ లేకుండా జెలాటిన్ స్టిక్స్ కానీ పేలుడు పదార్థాలు నిల్వ ఉంచుతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జెలాటిన్ స్టిక్స్ కానీ పేలుడు పదార్థాలు ఎవరైనా వినియెగించాలనుకుంటే దానికి సబంధిచిన అనుమతి లైసెన్స్ తప్పని సరిగా తీసుకోవాలన్నారు.



## ఎలిమినేడు విద్యార్థులకు ఊరట

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ప్రత్యేక బస్సును నడుపుతున్న నేపథ్యంలో మంగళవారం ఎలిమినేడు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మారోజు సుధాకర్, ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి కలిసి ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నర్సప్పకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిపో మేనేజర్‌తో పాటు సీఐ రాజేశ్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, బజారు భిక్షపతి మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యను వెంటనే అర్థం చేసుకొని అడిగిన వెంటనే బస్సు ప్రారంభించడం ప్రశంసనీయమైందని తెలిపారు. ఎలిమినేడు నుంచి మాధాపూర్ కేవలం రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడికీ బస్సు పొడిగించాలన్న తమ విజ్ఞప్తిని కూడా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి స్పందించారని తెలిపారు. ఈ మేరకు డిపో మేనేజర్ వెంకట నర్సప్ప స్పందిస్తూ,రెండు రోజుల్లో మాధాపూర్ వరకు బస్సు సేవలు ప్రారంభిస్తాం,గ్రామీణ విద్యార్థుల బాగు కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బాలశౌరి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభుత్వ విభాగాలు విద్యార్థుల సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించడాన్ని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.




## గుడిపల్లి లో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించిన ఎక్సైజ్ శాఖ

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం.పాలకుర్తి మండలం గుడిపల్లి గ్రామంలో చెరువు కట్ట వద్ద వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఖర్జూర మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి ఏపీఓ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్ లతో గీతా కార్మికులతో కలిసి మొక్కలు నాటడం జరిగిందని రామగుండం ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఒ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్,గుడిపల్లి గౌడ సంఘం ప్రెసిడెంట్ లింగయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్,అంజయ్య గౌడ్,మల్లేష్ గౌడ్,అన్వేష్ గౌడ్,ఎక్సైజ్ సిబ్బంది ప్రసాద్,ఖదీర్,శ్రావణ్, రాజు,రాజ్ కుమార్,గీత పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 23 జూలై 2025

# కొండాపూర్ గ్రామంలో ఎంపీ నిధులతో బోర్ వెల్ పాయింట్ వేయడం జరిగింది



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో కేంద్ర హెూం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి %వీూ% నిధులతో బోర్ వెల్ పాయింట్ మొదలు పెట్టడం జరిగింది.సొల్ల క్రాంతి కుమార్ భాజపా మండల అధ్యక్షులు ముస్తాబాద్



# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల,జూలై 22.

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి (8వ తరగతి) జ్వరంతో, బి. రేవతి (6వ తరగతి) టాన్సిలైటిస్ తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వీరితోపాటు మరి కొంత మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగా కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న వైద్య సేవలను ఎ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, ఆర్. ఎం. ఓ. శ్రీధర్, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో బ్యాగులు పంపిణీ




మన సాక్షి గొంతుక ప్రతినిధి: హాజీపూర్, జూలై 22.వేరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మంచిర్యాల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులకు అందించే స్కూల్ కిట్లు మంగళవారం హాజీపూర్ మండలం సబ్బెపల్లి, హాజీపూర్, దొనబండ పాఠశాల విద్యార్థులకు బిజెపి రాష్ట్ర నాయకులు మంచిర్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ రఘునాథ్ వెరబెల్లి స్కూల్ కిట్లు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దీటుగా రాణించే విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహకారంగా ప్రతి ఏడాది విద్యార్థులకు స్కూల్ కిట్లు అందిస్తున్నామని రఘునాథ్ తెలిపారు.

# ప్రవాసి ప్రజావాణిలో పిర్యాదు




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 22 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) దుబాయ్ లో బ్యాంకు ఖాతా లో ఇల్లీగల్ మనీ ట్రాన్సాక్షన్ కేసులో చిక్కుక్కున్న తన భర్తను ఇంటికి రప్పించాలని కోరుతూ మహాత్మా జ్యోతిబాపులే ప్రజాభవన్ ప్రజావాణి హైదరాబాద్ లో మంగళవారం ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కి గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన కడ మల్లేష్ బార్య సరిత,తల్లి భూమక్క పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన భర్త మల్లేష్ ఎలాంటి నేరం చేయకున్నా దుబాయ్ లో అక్రమంగా కేసు నమోదు చేశారని 9900 దరమ్స్ డబ్బులు చెల్లించటంతో పాటు కోర్టు జైలు శిక్ష ఖరారు చేసిందని కూలీ పని చేసుకునే తమ వద్ద అంత డబ్బు లేదని ఐదు నెలలుగా పని లేకపోవడంతో తినటానికి తిండి లేక ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్నాడని ఇంటి వద్ద పిల్లలు నాన్నా అని ఏడుస్తున్నారని ప్రభుత్వం ఆదుకుని తన భర్తను ఇంటికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని పిర్యాదు లో కోరారు.



# పరిసరాల శుభ్రత ఆరోగ్య భద్రత

మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్.ఆదేశాల ప్రకారం డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి సూచనల మేరకు .పై క్లైన్ కాలనీ.పరిసరాల శుభ్రత ఆరోగ్య భద్రత అనే అంశం మీద ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం నీటి నిల్వలు లేకుండా చేయడం చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై గాలి ప్రదేశాల్లో వేయకుండా చెత్త వాహనంలో వేయాలని కళాకారులు చైతన్య గీతాల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ వెంకటస్వామి శైలజ సాయి సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం సహాయ పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ సుగుణాకర్ రెడ్డి ఆర్పీలు కళాకారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు




# పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -మాల్ కేంద్రంలో తత్వ హాస్పిటల్ ప్రారంభం

## -మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రణీత్

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మాల్ కేంద్రంలోని నూతనంగా తత్వ హాస్పిటల్ ను మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ దినేష్, ముఖ్య అతిథి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి ప్రజలకు సేవా భావంతో మెరుగైన వైద్యం సేవలు అందించాలని అన్నారు. పేద ప్రజలకు సకాలంలో వైద్యం అందించగలిగే మాల్ మార్కెట్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఈ ప్రాంతంలో రావడం అభినందనీయమని అన్నారు. ఆస్పత్రులు వ్యాపారంతో కాకుండా మానవత దృక్పథంతో వైద్య సేవలు అందించాలి. స్థానిక యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి పనిచేయాలన్నారు. తదనంతరం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ దినేష్ మాట్లాడుతూ.. తత్వ హాస్పిటల్ లో 24 గంటలు వైద్య సేవలు, జనరల్ మెడిసిన్స్, ఆర్థో గైనకాలజీ, పిడియాట్రిక్స్ , వంటి విభాగాలు సేవలు అందించినట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీ, అనుభవజ్ఞమైన డాక్టర్ల సహకారంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ హాస్పిటల్ కృషి చేస్తుందని తెలిపారు. తత్వ హాస్పిటల్ ప్రజలలో విశ్వాసం పొందేలా పనిచేస్తుందని అన్నారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ఫీజులతో, ఆధునిక పరికరాలతో, అన్ని వసతులతో కూడిన పరికరాలు ఉన్నాయని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తదనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విశ్వనాథ్, వైద్యురాలు డాక్టర్ సుమలత, హాస్పిటల్ మేనేజ్మెంట్ తిరుపతిరావు, హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ మంద రమేష్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగామారిన మండల కేంద్రంలోని ప్రధాన రహదారి



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 22 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం లోని ప్రధాన రహదారి నల్లగుంట నుండి గొల్లపెల్లి అంబేద్కర్ చౌక్ వరకు ఏర్పడిన గుంతలను వాహనాదారులకు ప్రమాదకరంగా మారింది. వర్షం పడటంతో భారీ గుంతలు పడ్డాయి. వాహనదారులునిత్యం రద్దీతో ఉండే ఈ రోడ్డు బాటసారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామం అయినా శ్రీరాములపల్లిలో విశాలమైన రోడ్లు నిర్మించి గొల్లపెల్లి మండల కేంద్రంలో రోడ్డు ఇంత దారుణంగా ఉండటం పట్ల వాహనదారులు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు, వైపరీత్యము ప్రజాప్రతినిధుల వైపరీత్యము ఏమిటని ముక్కున వేలు వేసుకుంటున్నారు. పలు పత్రిక లో వార్తలు ప్రచురించిన పట్టించుకోకపోవడంపట్ల వాహనాలుదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.సోమవారం కురిశిన వానకు మరింత పెద్దగా మారింది. ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పై వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉరుకులు పరుగులు

## కవిత శీర్షిక..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

ఉదయ కిరణం కంటికి తాకకముందే
అరటి తొక్కలపై జారినట్టు,
బస్సు ఆగుతుందో లేదో అనుకుంటూ
గడియారం గంటలకు
మన పరుగులు...

కన్ను తుడవక ముందే
పనుల కోలాహలం,
ఆశల తలంపుకు ఆకలి ఉరుకులు
కన్న కలలే ఆవిరావుతుంటే
కొత్త కల కోసం మనసేమో పరుగులు

చివరికి ఊపిరి గాలికి బాకీ పడితే
వీడే శరీరం సమాధికి పరుగులు!
ఈ పరుగు మధ్య కాస్త ఆగిపోయి చూడు
జీవిత సౌందర్యం మనల్ని పలకరిస్తుంది%

గడ్డం మనోజ్ కుమార్ గౌడ్
తెలంగాణ గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు..



# ఘనంగా బంజారా తీజ్ పండుగ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: కైరిగూడ, జులై 22. ఖైరిగూడ లంబాడి తండాలో తీజ్ పండుగ వేడుకలు బంజారా ఆడపడుచులు ఘనంగా జరుపుకున్నారు. పెళ్ళికాని ఆడపడచులు తొమ్మిది రోజులపాటు ఉపవాసం ఉంటూ యూరియా, గోధుమ గింజలు వేసి మొలకలను తొమ్మిది రోజులు పాటు భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. మొలకలు వచ్చిన తర్వాత బంజారా ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి దగ్గర భోగ్ బండార్ నిర్వహించి ఆ మొలకలను ఊరి చివరలో గల చెరువులో వేసి కుటుంబ సభ్యులకు, ఊరి ప్రజలకు ఎలాంటి కీడు జరగకుండా ఉండాలని ఆ దేవుడిని వేడుకుంటూ వరి మొలకలను నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో అజ్మీర సురేష్, చాందిని బాయ్,రాథోడ్ కల్పన,కూన్సత్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వడ్డెర కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలి

తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లపు దుర్గయ్య



జూలై 22 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(యం)మండల కేంద్రంలో సమావేశం అయిన అనంతరం దుర్గయ్య మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనకబడిన వడ్డెర సామాజిక వర్గీయులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రాధాన్యం కల్పించాలని,తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ డిమాండ్ చేసింది,బీసీ కులాలకు సామాజిక న్యాయం దక్కాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తున్న నేపథ్యంలో వడ్డెర కులస్థులకు రాజ కీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు,



# ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సిలింగ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి జులై 22. మందమర్రి ఏరియ సి.ఈ.ఆర్ క్లబ్ లో సింగరేణి ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ మంగళవారం నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియలకు 100 క్వాటర్స్ ప్రకటించగా,275 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియార్టీ ప్రకారం 26 మంది ఎన్.సి.డబ్ల్యూ.ఎ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్,ఎస్.ఇ, ఐ.ఇ.డి కిరణ్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్,సీనియర్ పి.ఓ కార్తీక్, రాజలింగు (ఒ.ఎస్), పాల్గొన్నారు.




## కాల పరిమితి దాటినా డబ్బులు చెల్లించని సహారా యాజమాన్యం

### సహారా కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బాధితులు

మనసాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల జులై 22. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సహారా ఇండియా కార్యాలయం ముందు ప్లే కార్డ్స్ పట్టుకొని డిపాజిట్ దారులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ... సింగరేణి విశ్రాంత కార్మికులు,వృద్ధులు,వితంతువులు,వికలాంగులు,సీనియర్ సిటిజన్స్ , అసంఘటిత రంగంలో పనిచేసే కూలీలు తమ రక్తాన్ని చెమటగా మార్చి పైసా పైసా కూడబెట్టిన లక్షలాది రూపాయల డబ్బులను భవిషత్తులో వృద్ధాప్యంలో తమకు ఆసరా గా ఉంటాయనే ఉద్దేశంతో సహారా ఇండియాలో డిపాజిట్ చేశామని డిపాజిట్ చేసిన పాలిసీలు కాలపరిమితి పూర్తి అయ్యి సంవత్సరాలు గడుస్తున్న ఎన్నిసార్లు సహారా ఇండియా ఆఫీస్ వెంట తిరిగిన మా డిపాజిట్ డబ్బులను చెల్లించక పోవడం వల్ల తీవ్ర ఆవేదనకు గురి అయ్యి కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. వారి డిపాజిట్ లను వెంటనే చెల్లించలని డిమాండ్ చేశారు. చెల్లించని యెడల మా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడమే మార్గమని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని సహారా ఇండియా బాధితులకు డబ్బులు ఇప్పించేలా ప్రయత్నాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సహారా ఇండియా బాధితుల సంఘం నాయకుడు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సహర బాధితులు దండు రాజమౌళి, జి.ప్రభాకర్ , ఎం.కాంతయ్య,పి,చంద్రకాంత్,ఎస్. భీమేష్ ,బాలు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల

మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం: లింఘాలఘనపురం మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్స్ లో పార్టీ మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలకు జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేస్తుందన్నారు.అన్ని స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి పార్టీ విజయం దిశగా పనిచేయాలని వారు మార్గనిర్ధేశం చేయడం జరిగింది.అలాగే స్థానిక ఎమ్మార్వో,ఎంపిడిఓని కలిసి ఇందిరమ్మ ఇళ్ళు రేషన్ కార్డులు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేస్తున్నారని,కావున ప్రతి పేదవాడికి అందేవిధంగా చర్యలు తీసుకోవాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గోరిగే సంపత్,బీజేపీ రాష్ట నాయకులు చౌదరపల్లి సతీష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు కెమిడి నాగరాజు,ప్రధాన కార్యదర్శిలు సందీప్,గణేష్,సాయి కుమార్,ఉపేందర్,సాగర్, కెమిడి సందీప్,కార్తిక్,ఆంజనేయులు,నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.




# మంచిర్యాల జిల్లాలో లక్ష సంతకాల సేకరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి : హాజీపూర్, జులై 22. మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి రిజర్వేషన్ లకై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం బిసి జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని సవరించి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని, బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించా లని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 77 సంవత్సరాలలో ఇప్పటికీ అనేకసార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని, ఈ ఒక్కసారి బిసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేసారు. గత 40 సంవత్సరాలుగా బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ వారి న్యాయమైన డిమాండ్లు కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. అదే అగ్రకులాల రిజర్వేషన్లకు ఐదు రోజుల్లోనే రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లు కల్పించారని కేంద్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తుంటే సుప్రీంకోర్టు మాత్రం 50 శాతం రిజర్వేషన్లు పెంచరాదు అని చెప్పిన తీర్పును బూచిగా చూపిస్తూ కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,రాష్ట్ర బీసీజాక్ నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపురి భీమ్సేన్, షేక్ సల్మాన్, నితీష్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.



## సాయి జీనియస్ హై స్కూల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 22 : కోరుట్ల పట్టణం భీముని దుబ్బ ప్రాంతంలోని సాయి జీనియస్ హై స్కూల్లో భారత జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని మన రాజ్యాంగం తేదీ: 22-07-1947 న ఆమోదించిందనీ , మన తిరంగా ( మూడు రంగుల) జెండా యొక్క ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించారు.మన జాతీయ పతాకాన్ని పింగళి వెంకయ్య రూపొందించారనీ దీనిలో మూడు రంగులు, మధ్యలో అశోక చక్రం ఉంటుందనీ ,అశోక చక్రం యొక్క ప్రాధాన్యతను గురించి పిల్లలకు వివరించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఉపన్యాస మరియు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి 108 దీపాల స్టాండ్లు అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్ఠించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి మంగళవారం కర్ణాటక రాష్ట్ర బీదర్ కి చెందిన లక్ష్మీ మెడికల్ జనరల్ స్టోర్ వారు 108 దీపాలు గల రెండు ఇత్తడి స్టాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వ్యాపారస్తులు మిరియాల మహేష్, సంగమేశ్వర్ లను ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్ అర్చకులు ప్రమోద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్కూళ్లు కాలేజీలకు బంద్ కు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 22 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం స్కూళ్లు కాలేజీల బంద్ కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కాలేజీల్లో సదుపాయాలు సరిగ్గా లేవని వాటిని వెంటనే పునరుద్ధరించాలని అలాగే ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలు ఫీజులు తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇతరత్రా డిమాండ్లతో విద్యార్థి సంఘాలు బుధవారం బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో బుధవారం సెలవు పై ఇప్పటికే కొన్ని స్కూల్ల యజమాన్యాలు తల్లిదండ్రులకు సెల్ కు మెసేజ్ పంపినట్టు సమాచారం. కాలేజీల్లో అధిక ఫీజుపై విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న కష్టాలపై ఫీజు విషయమై ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రణాళిక తీసుకువచ్చి ప్రైవేటు స్కూళ్లు కాలేజీల యజమాన్యాలపై చర్యలు తీసుకునేలా ముందుకు పోవాలని విద్యార్థి సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

## గంజాయితో పట్టుబడా వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి.

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జులై 22 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం లొత్తునూరు గ్రామ శివారులో గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి విశ్వాసనీయ సమాచారం తో అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా,అతని వద్ద నిషేధిత 90 గ్రామ్స్ గంజాయి దొరికినది. వ్యక్తిని పట్టుకొని విచారించగా వెల్గటూర్ మండలం,స్తంభంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు,వ్యక్తిపై కేసు నమోదు చేసి గంజాయి ని పోలీస్ లు స్వాధీనం చేసుకొని అతని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.గొల్లపెల్లి మండల పరిధిలో ఎవరైనా గంజాయి తాగిన అమ్మిన వారి పైన చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాంఅన్ని. గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసలకు తెలిపిన యెడల వారి పేరు గోప్యంగా ఉంచబడునని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## కమ్యూనిస్టు ఉద్యమాన్ని తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర మరువలేనిది



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఆదర్శ నేత అచ్యుతానందన్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీపీఎం వ్యవస్థాపక సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వీస్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ.. కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం అగ్రనేత అచ్యుతానందన్ మరణం ప్రజా ఉద్యమాలకు, సిపిఎం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆదర్శాలను పాటిస్తూ పార్టీని ముందుకు నడపడమే నిజమైన నివాళి అన్నారు. సిపిఎం పార్టీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన వారిలో అచ్యూతానందన్ ఒకరిని గుర్తు చేశారు. .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పి.జగన్, మండల కమిటీ సభ్యులు సిహెచ్.నరసింహ, జై ప్రభుదాసు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, సిపిఎం పార్టీ నాయకులు పోచమని కృష్ణ, యాదగిరి, రాఘవేందర్, దాసు, యాదయ్య, బాలరాజ్, మహేష్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## టి బి జి కే ఎస్ నాయకుల అక్రమ బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలి.




మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//సింగరేణి సంస్థను రాజకీయ సంస్థగా మారుస్తున్న ప్రభుత్వముసింగరేణి యాజమాన్యం యూనియన్ నాయకులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలికే విశ్వనాథ్ ఐఎఫ్టియురాష్ట్ర అధ్యక్షులుగోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ అధ్యక్షులుసింగరేణి యాజమాన్యం రాజకీయ క్రీడలో ప్రధాన భూమిక ను పోషిస్తున్నది. ప్రతిపక్ష యూనియన్ లను అనుగదొక్కేందుకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నది. రాజకీయ నాయకుల చేతుల్లో సింగరేణి అధికారులు కీలుబొమ్మలుగా మారుతున్నారు. స్వతంత్ర సంస్థగా కొనసాగాల్సిన సింగరేణి సంస్థ రాజకీయ సంస్థగా మారుతున్నది. దానిలో భాగంగానేరామగుండం 2 ఏరియాలో పనిచేస్తున్న టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి గారిని ఆర్జీవన్ లో ఇపీ ఆపరేటర్ గా పని చేస్తున్న డిప్యూటీ జనరల్ సెక్రటరీ జావిద్ పాషా గారిని .టిఆర్ఎస్ నాయకుడు బాలసానికొమురయ్య గౌడ్ గారిని ఎలాంటి కారణం లేకుండానే యాజమాన్యం అక్రమంగా బదిలీ చేయడం సమంజసం కాదని బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారలేనియెడల సింగరేణి వ్యాప్తంగా కార్మికులు అన్ని యూనియన్లతో కూడగట్టుకొని తెలంగాణ కార్మిక సంఘం నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు మా సంఘం పూర్తి పద్ధతి ఇస్తామని ప్రత్యక్షంగా కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలియజేస్తున్నాము

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 23 జూలై 2025

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**-94 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-49 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వల్లనే గ్రామాల్లో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం యాచారం మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపనలు చేశారు.మండల పరిధిలోని చింతుల్ల,గున్గల్,చౌదర్ పల్లి,మొండి గౌరెల్లి గ్రామాలలో 94 లక్షల నిధులతో శంకుస్థాపనలు చేశారు.అనంతరం యాచారం మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 49 మంది లబ్ధిదారులకు 49 లక్షల 5 వేల 684 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేస్తుందని వెల్లడించారు.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు.మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్,బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,జ్యోతి శ్రీనివాస్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ, కొడవ కంటి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అమృత సాగర్,ప్యాక్స్ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్,బీసీ సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్,సురేందర్ రెడ్డి,గౌర శ్రీశైలం,ఎట్టి లక్ష్మయ్య,తహసిల్దార్ అయ్యప్ప,ఎంపీడీవో రాధా రాణి,కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ సీడ్స్ హైబ్రిడ్ వరి "లక్ష్మీ-మెహెర్" నాటు వేసే పద్ధతిపై అవగాహన సదస్సు



మన సాక్షి గొంతుక న్యూస్/సిద్దిపేట జిల్లా:గజ్వేల్ మండలం పాతూరు గ్రామానికి చెందిన రైతు బి.జోసెఫ్ ఈ వానకాలపు పంట నిమిత్తం లక్ష్మీ-మెహెర్ అనే హైబ్రిడ్ వరి విత్తనము తన రెండు ఎకరాల పొలానికి సరిపడా కొనుగోలు చేసి నారు పోసుకోవడం జరిగింది.లక్ష్మీ-మెహెర్ నూతనంగా ఉత్పత్తి చేసిన హైబ్రిడ్ కావున రైతులకు లక్ష్మీ సీడ్స్ సంస్థ అధికారులు నాటువేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో వరి నారు మొక్కకు,మొక్కకు మధ్య దూరము అలాగే పాదుకు ఎన్ని మొక్కలు(కర్రలు) నాటువేసుకోవాలి,ఎరువులు మరియు సస్యరక్షణ చర్యల యాజమాన్యం లాంటి విలువైన సమాచారమునురైతులకు అందించారు.అనంతరం పక్క గ్రామం సింగాటం లోని రైతు నక్కలబోయిన రాజు నాటు వేస్తున్న "చార్మీ" పంట పొలమును సందర్శించారు.ఈ కార్యక్రమంలో కంపనీ ప్రతినిధులు క్రిషన్ చౌదరి,గంగారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బోడుప్పల్లో ప్రభుత్వ భూముల కబ్జాలు



మేడిపల్లి/మనసాక్షి గొంతుకమేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జా దారుల పాలిట కనక వర్షం కురిపిస్తున్నాయి.ప్రభుత్వ భూములలో రాత్రి రాత్రే నిర్మాణాలు చేపడుతూ యూదేచ్ఛగా ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారు.అంతే కాకుండా ఎప్పుడో సర్కారు పంపిణీ చేసిన ఇండ్ల పట్టాలను ఇప్పుడు పాత తేదీలలో సృష్టించే విషయంలో బహిరంగ మార్కెట్ లో అందరికి తెలిసిన విషయమే. సర్కారు భూములు కబ్జాకు గురువుతున్న విషయం అందరికి తెలిసిన కనీసం వాటిని పరిరక్షించడానికి ఏలాంటి చర్యలు తీసుకోక పోవడం చూస్తుంటే కబ్జాలో "తల పాపం తిలా పిడికెడు" ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి బోడుప్పల్ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 63/26 నుండి 63/39 లో సుమారు 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చూపిస్తున్నాయి. కానీ వాస్తవంగా మాత్రం కేవలం ఇరవై, ముప్పై రెండు ఎకరాలు మాత్రమే ఉంటుందనేది అంచనా. మిగిలిన భూమి పూర్తి స్థాయిలో కబ్జాలకు గురైంది. రాత్రికి రాత్రే ఇంటి పట్టాలు తయారు చేయాడం ఇండ్ల నిర్మాణం చేయాడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇలా చేపట్టిన ఇండ్లల్లో ఉండేది మాత్రం పేదలే అయిన దాని నిర్మాణం వెనుక ఖద్దరు నేతల హస్తం పెద్ద యెత్తున ఉందనేది బహిరంగ రహస్యం. ఇక్కడ ప్రస్తుతం భూమి ధర గజం ముప్పై వేల వరకు ఉంటుంది. ఇక్కడ 60,120 గజాల చొప్పున ప్లాట్లు చేయాడం అ ప్లాట్లకు నోటరి లేదా పాత పట్టాలు సృష్టించి క్రయవిక్రయాలు చేయాడం జరుగుతుంది. ఈ స్థలాలలో ఎక్కువగా రాత్రి పూట లేదా ప్రభుత్వ సెలవు దినాల్లో ఎక్కువ భాగం నిర్మాణాలు చేస్తుంటారు. పేరు పెదలది కాగా ఆదాయం మాత్రం పెద్దల జేబుల్లోకి వెళ్తుంది.ప్రభుత్వ భూములను పూర్తి స్థాయిలో సంరక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాలనేది రెవెన్యూ అధికారుల అలోచన కానీ ఇక్కడ కబ్జాలను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు ఒక అడుగు ముందుకు రెండడుగుల వెనక్కి అనే చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణ పూర్తి స్థాయి భాద్యత రెవెన్యూ అధికారులదే అయిన కూడా చర్యలు తీసుకోవడంలో ఎందుకి నిర్లక్ష్యం అంటే వారి నుండి ఏలాంటి సమాధానం రాదు.ఎప్పుడైనా రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవడానికి వెళ్ళిన వారికి పలువురు రాజకీయ పార్టీల నేతల నుండి తీవ్రమైన వత్తిడిలు వస్తూనే ఉంటాయి.మరీ రాజకీయ నాయకుల వత్తిడిలకు తలొగ్గి సర్కారు భూములను కబ్జా చేస్తున్న వారికి సహకరిస్తారా లేక తమ వృత్తి ధర్మాన్ని ఉపయోగించి సర్కారు భూములను కాపాడుతారా అనేది వేచి చూడాలి.బోడుప్పల్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ఎప్పటికప్పుడు కఠినమైన చర్యలు తీసుకుంటున్నాము.ఇప్పటికే అక్కడ భూముల వివరాలను ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక అందించడం జరిగింది. రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన పలువురిపై కేసులు నమోదు చేశాం.భవిష్యత్తులో కూడా కబ్జాకు పాల్పడిన వారెవరైనా వారిపై కఠిన చర్యలు ఉంటాయి.







# ఆవునూరు గ్రామంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు
ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్ గ్రామంలో నూతన రేషన్ కార్డులను అందజేసిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అవునూర్ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# మతిస్థిమితం లేని వ్యక్తి హత్య కేసును చేదించిన బచ్చన్నపేట పోలీసులు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఈ నెల 17న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు... దర్యాప్తు ముమ్మరం చేసి... నాలుగు రోజుల పాటు పోలీసులు వివిధ రకాల సామాజిక మాధ్యమాలతో...సిసి ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో జనగామ ఎసిపి పండరి నితిన్ చేతన్, నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్సై ఎస్.కె హమీద్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో... ఉమా సాగర్ కు చెందిన పునుగుల బండి వ్యాపారం నడుస్తున్న సమయంలో వాళ్ళ అమ్మ ని చూసుకుంటూ హత్యకు గురైన మతిస్థిమితం లేని వ్యక్తి రాజిరెడ్డి తరచూ తిట్టేవాడని, ఏలాగైనా అతన్ని హతమార్చాలని ఉద్దేశంతో నిందితుడు మరొక వ్యక్తి... కోరుబోతుల అరుణ్ తో ప్రణాళికా రూపొందించుకున్నారు. వీరికి మరొక ఇద్దరు వ్యక్తులు కోయబోతుల రాజు, తంగిళ్ళపల్లి విజయ్ లు సహకరించినట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన సిమెంట్ ఇటుక, పోలీసులకు చిక్కకుండా ఓ చెరువులో వేశారు. ఆ సమయంలో ధరించిన దుస్తులను మంటలో కాల్చిన అనవాళ్లతో పాటు నిందితుల వద్ద ఒక స్కూటీ ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నలుగురి నిందితులను అదుపులోకి తీసుకొని... కోర్ట్ లో హాజరు పరిచి, రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ హత్య కేసులో ఎంతో చురుకుగా..చాకచక్యంగా... వ్యవహరించిన.... నర్మెట సీఐ అబ్బయ్య స్థానిక ఎస్సై ఎస్.కె హమీద్ పోలీస్ సిబ్బందిని జనగామ ఏసిపి అభినందించారు.



# రేషన్‌కార్డుల కల నెరవేరింది

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాని రేషన్ కార్డులు, కాం గ్రెస్ ప్రభుత్వంలో అందజేసి పేదల కల నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గోపాల్ నగర్ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ అన్నారు.గోపాల్ నగర్ గ్రామంలో మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారుల కు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నింటికీ మూలమైన రేషన్‌కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని నమ్మించి మోసం చేసిన గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్కరేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 5.60లక్షల నూతన రేషన్‌కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పర్వతం యాదగిరి, పస్తం పోచయ్య, వల్లాల సత్యనారాయణ, వద్దిఎల్లయ్య, చింతలకర్ణాకర్,నాగభూషణం,గంగరబోయిన మహేందర్, సిరిపాటి రామదాస్, నీల జంపయ్య, నీల నవీన్, కళ్యాణం రామ్, సాయి తదితరులు పాల్గొన్నారు.